APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 12-02-2025 | సంపుటి : 15 | సంచిక : 205 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగివార్త న్యూస్ నెట్‌వర్క్




## ఇసుక కావాలి!

2లో

# టార్గెట్ సీఎం రేవంత్!
# బీఆర్ఎస్ ఎత్తుగడ!

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పెద్ద స్కెచ్!
- ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పోటీ చేయకపోడం హాట్ టాపిక్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ త్యాగం
- బీఆర్ఎస్ పోటీలో లేకపోవడమే బిగ్ స్కెచ్
- ఈ నాలుగు జిల్లాల నుంచే కేసీఆర్, కేటీఆర్,హరీశ్, కవిత ప్రాతినిధ్యం
- రాబోయే ఉపఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా
- కాంగ్రెస్ పని ఐపోయిందనే సంకేతం ప్రజల్లోకి పంపించే బీఆర్ఎస్ ప్లాన్







**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ త్యాగం చేసినట్లుగా తెలుస్తోంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉంది.నాలుగు ఉమ్మడి జిల్లాలు, 42 అసెంబ్లీ,6 పార్లమెంట్ స్థానాల్లో ప్రభావంచూపించే ఈ ఎన్నికల్లో ప్రధానప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పోటీ చేయకపోవడం ఇప్పుడురాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ నాలుగు జిల్లాల నుంచే ఆ పార్టీ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్, కవితలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, ట్రస్మా

మిగతా 2వ పేజీలో...

## ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు

- మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కీలక కామెంట్స్



2లో

# రేవంత్ రెడ్డి చెయ్యిచ్చినట్లేనా?

- పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో అంతర్మథనం
- ముఖ్యమంత్రి తీరుపై ఒకింత అసహనం
- సుప్రీంకోర్టు తీర్పుపైనే పదిమంది భవితవ్యం
- ఉప ఎన్నికలొస్తే గెలవటం అసాధ్యం?
- రేవంత్‌రెడ్డి చక్రం తిప్పుతారనే ఆశాభావం
- చడీచప్పుడు లేని సీఎం వ్యవహార శైలి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నమ్మినానబోస్తేపుచ్చిబుర్రలైనయట! పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల ప్రస్తుత పరిస్థితి ఇదే. సీఎం రేవంత్ రెడ్డిని నమ్ముకుని పార్టీలోకి వెళ్లారు. త్వరలోనే బీఆర్ఎస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌లో విలీనమౌతుందని సీఎం సహా ఇతర నేతలు చెప్పిన మాటలు నిజమే అనుకున్నారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై కౌశిక్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుని దాంతో పాటే విచారిస్తామని 10వ తేదీకి వాయిదా వేసింది. కేటీఆర్ తన రిట్ పిటిషన్ లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, కాలె యాదయ్య టి. ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి,ఎంసంజయ్‌కుమార్ లను ప్రతివాదులుగా చేర్చారు. సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తేంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు పడుతుందని,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కేటీఆరే కాదు రాజకీయ విశ్లేషకులు అనేకమంది రాష్ట్రంలో ఉ



ప ఎన్నికలు ఖాయమంటున్నారు. కానీ రేవంత్ రెడ్డి ఉప ఎన్నికలు ఎందుకు వస్తాయి? సిరిసిల్లకు ఉప ఎన్నిక వస్తుందా? అని వ్యంగ్యంగా కామెంట్ చేశారు. ఆయనకు డైవ-ర్షన్ పాలిటిక్స్ చేయడం ముందు నుంచే అలవాటు. కానీ ఎవరినైతే? నమ్ముకుని పార్టీ ఫిరాయించారో? ఆయనే అది తన సమస్య కాదు అన్నట్టు కొంతకాలంగా వ్యవహరిస్తున్నారు. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని ప్లేటు ఫిరాయించారు. కౌశిక్ రెడ్డి, అరెకపూడిగాంధీల మధ్య

మిగతా 2వ పేజీలో...



## సిఎం రేవంత్‌తో మందకృష్ణ భేటీ

- ఎస్సీవర్గీకరణ నివేదికలో లోపాలున్నట్లు వెల్లడి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు.

2లో



## జెఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

- తెలంగాణ నుంచి బాని బ్రత ప్రతిభ

దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. మంగళవారం పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు.

2లో



## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం


- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

2లో

## సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం

- సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం
- అధికారులతో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ



**అమరావతి- నీలగిరివార్త :**
సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు

మిగతా 2లో...

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

- సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు
- ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన పీఎం మోడీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌ-రశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని



మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

మిగతా 2లో...



## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్


- ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు
- 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుంటున్నాయన్నారు. హెచ్ఐసీసీలో

మిగతా 2వ పేజీలో...


# సుప్రీంకు పీజీ మెడికల్ సీట్లు!

- స్థానిక కోటా వ్యవహారం
- హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- విచారణ చేపడతామన్న ధర్మాసనం
- కేసు ఎప్రిల్ 4కు వాయిదా



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబిఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్ననిబంధన ఉందన్న తెలంగాణ వాదనను

మిగతా 2లో...



## కుంభమేళా నుంచి కానరాని లోకాలకు!

- ఎనిమిది మంది తెలంగాణ వాసుల దుర్మరణం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఈ ఘట నలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు ఆసుపత్రి లో చికిత్సపొందుతూ మర ణించారు. జబల్‌పుర్‌లోని సిహెూరా సమీపంలో ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వీరు

మిగతా 2లో...

# ఎమ్మెల్సీ బరిలో కోటీశ్వరులు!

- కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో వీరే ఎక్కువ
- అత్యధిక ఆస్తులు కలిగిన ఫస్ట్ ప్లేసులో అభ్యర్థి అంజిరెడ్డి
- సెకండ్ ప్లేస్‌లో మల్క కొమురయ్య
- థర్డ్ ప్లేస్‌లో ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగిన అభ్యర్థుల్లో ఎక్కువగా కోటీశ్వరులే ఉన్నారు. వీరిలో పది మందికిపైగా ఉండగా ఫస్ట్ ప్లేసులో బీజేపీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ క్యాండిడేట్ చిన్నమైల్ అంజిరెడ్డి ( రూ.175 కోట్లు), సెకండ్ ప్లేస్ లో అదే పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య (రూ.61 కోట్లు) ఉన్నారు. థర్డ్ ప్లేసులో కాంగ్రెస్ టీచర్స్?ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి (రూ.45.50 కోట్లు) ఉన్నారు.

**ఫస్ట్ ప్లేసులో చిన్నమైల్ అంజిరెడ్డి**

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురానికి చెందిన చిన్నమైల్ అంజిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో అందరి కంటే ఎక్కువగా ఆస్తులు కలిగి ఉన్నారు. ఆయన పేరిట రూ.120.40 కోట్లు, ఆయన భార్య పేరిట రూ.54.79 కోట్ల స్థిర, చర ఆస్తులు ఉన్నాయి. ఇద్దరి ఆస్తులు కలిపి రూ.175 కోట్లుగా అఫిడవిట్?లో తెలిపారు. అంజిరెడ్డి భార్యకు రూ.1.43 కోట్ల విలువైన 1,850 గ్రాములు ఆభరణాలు ఉన్నట్లు చూపించారు.



**విద్యా సంస్థల అధినేత మల్క కొమురయ్య**

హైదరాబాద్‌లో విద్యా సంస్థలు నిర్వహిస్తున్న మల్క కొమురయ్య బీజేపీ నుంచి టీచర్స్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారు. ఆయన పేరిట రూ.32 . 08 కోట్లు, ఆయన భార్య పేరిట రూ. 29. 55 కోట్ల స్థిర, చర ఆస్తులు ఉన్నాయి. దంపతులిద్దరి ఆస్తులు

మిగతా 2లో...

# రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

**మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు**

**సిద్దిపేట- నీలగిరివార్త :** రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో



ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.



# సిఎం రేవంత్‌తో మందకృష్ణ భేటీ

- **ఎస్సీవర్గీకరణ నివేదికలో లోపాలున్నట్లు వెల్లడి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

# ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు

**మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కీలక కామెంట్స్**



**హైదరాబాద్ - నీలగిరివార్త :** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీలిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# టార్గెట్ సీఎం రేవంత్!

మొదటిపేజీ తరువాయి..

మాజీ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్ రావు, ఓయూ జేఏసీ మాజీ నేత రాజారాంయాదవ్ పోటీ పడినప్పటికీ కేసీఆర్?మాత్రం ఎవరికీ అవకాశం ఇవ్వలేదు. చివరి నిమిషం వరకు పార్టీ బీఫామ్ కోసం ఎదురుచూసిన రవీందర్ సింగ్ సోమవారం రోజున ఇండిపెండెంట్ గానే రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

**బీఆర్ఎస్ పోటీలో లేకపోవడమే బిగ్ స్కెచ్**

అయితే బీఆర్ఎస్ పోటీలో లేకపోవడం వెనుక పెద్ద స్కెచ్ ఉందని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ బీజేపీ అభ్యర్థులకు వెనుకనుంచి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించడం ద్వారా కాంగ్రెస్ ను దెబ్బకొట్టాలని బీఆర్ఎస్ ప్లాన్ గా తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచి, కాంగ్రెస్ ఓడిపోతే ప్రజల్లో ఆ పార్టీ ప్రాభల్యం తగ్గుతుందని బీఆర్ఎస్ భావిస్తోంది. దీనికి తోడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటం ఖాయమని బీఆర్ఎస్ భావిస్తోంది. అప్పుడు రాబోయే ఉపఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ గెలుస్తుందని ఆ పార్టీ నాయకత్వం ధీమాగా ఉంది. తద్వారా కాంగ్రెస్ పని ఐపోయిందనే సంకేతాన్ని ప్రజల్లోకి పంపించాలని బీఆర్ఎస్ ప్లాన్ వేసినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే ఎన్నికలే టార్గెట్ గా బీఆర్ఎస్ పావులు కదుపుతోందని సమాచారం. మరి ఏంజరుగుతుందో? ఎదురుచూడాల్సి ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# మూడురెట్లు పెరిగిన ఇంధన వినియోగం

మొదటిపేజీ తరువాయి..

యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

# రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆఃశాఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు.



ఃరాష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136దమంది హాజ-రయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని బ్రత ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# రేవంత్ రెడ్డి చెయ్యిచ్చినట్లేనా?

మొదటిపేజీ తరువాయి..

వివాదాన్ని విపక్ష పార్టీ గొడవగా మంత్రి శ్రీధర్ బాబు చిత్రీకరించారు. అయితే దానం నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసిన విషయం, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సీఎం కండువా కప్పిన విషయాన్ని కప్పిపుచ్చలేరు. నిన్న కూడా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు ఒక విషయాన్ని కరాఖండి చెప్పింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలన్నది మీరు ( స్పీకర్‌ను ఉద్దేశించి) చెప్పకపోతే తామే తేలుస్తామని జస్టిస్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. అనర్హత పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ సందర్భంగా జస్టిస్ గవాయి మాట్లాడుతూ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని గత నెల 31న చేసిన సూచనలపై ఏం చేశారని తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. సహేతుక సమయంలో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు ఇదివరకు చెప్పిందని, దాని ప్రకారం నిర్ణయం తీసుకుంటామని ఆయన బదులిచ్చారు. దీనిపై జస్టిస్ గవాయి స్పందిస్తూ ఆ సమయం ఎమ్మెల్యేల కాలపరిమితి ముగిసే సమయం కావొచ్చా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో పార్టీల హక్కులు దెబ్బతినడానికి వీల్లేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు నిఘంటువు అర్థం ప్రకారం రీజనబుల్ టైం అంటే ఎంత? 10 నెలల రీజనబుల్ అనిపించలేదా? అని ప్రశ్నించారు. స్పీకర్‌కు ఇతర బాధ్యతలు ఉంటాయని ముకుల్ రోహత్గీ అన్నారు. దీనిపై జస్టిస్ వినోద్ చంద్రన్ స్పందిస్తూ రీజనబుల్ సమయం ఎంతో మీరు (స్పీకర్) చెప్పకపోతే దాన్ని నిర్ణయించడానికి మేమే రీజనబుల్ వ్యక్తులమని ముకుల్ రోహత్గీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అనంతరం విచారణను ఈ నెల 18కి సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటికి ఏదో ఒక నిర్ణయం చెప్పకపోతే సుప్రీంకోర్టు గడువు పెట్టే అవకాశం ఉన్నది. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చినప్పుడు సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌పై చేసిన సెటైర్లపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహానికి గురయ్యారు. ఓటు నోటు కేసులో ఆయనే ప్రధాననిందితుడు. అలాంటి అస్థిర నిర్ణయాలు,అర్థం పర్థం లేని వ్యాఖ్యలు చేసే ఆయనను నమ్ముకుని పార్టీ ఫిరాయించిన వాళ్లకు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. స్పీకర్‌ను ముందు పెట్టి జాప్యం చేయాలనే ఎత్తుగడలు ఎంతో కాలం నడవవు అని తేలిపోయింది. ఇంకా విషాదమేమంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడటం సంగతి అటుంచితే ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే వాళ్లలో ఎంత మందికి టికెట్లు ఇస్తారన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అంటేనే చెప్పేది ఒకటి చేసేది మరొకటి అన్నది ఉద్యమకాలం నుంచి చూ-స్తున్నదే. కాబట్టి ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది.

# ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

32వ హైసియా హైదరాబాద్ స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నాయని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# సుప్రీంకు పీజీ మెడికల్ సీట్లు!

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య దర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటీషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ ఏప్రిల్ 4వ తేదీకి తదుపరి విచారణను జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం వాయిదా వేసింది.

# సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేత పత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10నిముషాల సేపు ఐదో బ్లాక్‌లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

**గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగు పరచ డానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

- **ముందు కులగణనలో పాల్గొనండి**
- **కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్- నీలగిరివార్త :** బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత-్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# ఎమ్మెల్సీ బరిలో కోటీశ్వరులు!

మొదటిపేజీ తరువాయి..

రూ. 61. 63 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్‌లో చూపించారు. కొమురయ్య భార్యకు 4 కిలోల 457 గ్రాముల బంగారం ఉన్నట్లు వాటి విలువ రూ.17. 93 కోట్లుగా పేర్కొన్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్‌కు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి 'ఆల్ఫోర్స్' నరేందర్ రెడ్డి పేరిట రూ.30 కోట్లు, ఆయన భార్య పేరిట రూ.13.38 కోట్ల స్థిర, చర ఆస్తులు తెలిపారు. దంపతుల పేరిట ఉమ్మడి ఆస్తులు మరో రూ. 2 కోట్లతో కలిపి మొత్తం రూ.45.50 కోట్లుగా చూపించారు. నరేందర్ రెడ్డి భార్య పేరిట క్రిస్టా కారు, అర కిలో బంగారం ఉన్నట్లు అఫిడఫిట్ లో పేర్కొన్నారు.

**పీఆర్టీయూ క్యాండిడేట్ మహేందర్ రెడ్డి**

టీచర్స్ ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి పేరిట రూ. 1. 19 కోట్లు ఉన్నట్లు అఫిడవిట్ లో వెల్లడిచారు. ఆయన కుటుంబం పేరిట మొత్తం రూ. 20.48 కోట్లు ఉన్నట్టు చూపారు.

**బీఎస్పీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

బీఎస్పీ నుంచి గ్రాడ్యుయేట్స్ క్యాండిడేట్ గా బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్ గా రిజైన్ చేశారు. ఆయన ఆస్తులు రూ. 49.07 లక్షలు కాగా, ఆయన భార్య పేరిట రూ. 2.16 కోట్లు ఉన్నట్టు, దంపతులిద్దరివి రూ.2.65 కోట్లుగా చూపించారు. ఆయన భార్యపై 300 గ్రాముల బంగారం ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నారు. సర్దార్ రవీందర్ సింగ్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ చరాస్తులు రూ.1.10 కోట్లు కాగా స్థిరాస్తులు రూ. 73,81,000గా అఫిడవిట్‌లో చూపించారు.




# కుంభమేళా నుంచి కానరాని లోకాలకు!

మొదటిపేజీ తరువాయి..



ప్రయాణిస్తున్న మినీ బస్సును ఎదురుగా వన్ వేలో వస్తున్న ఓ ట్రక్కు బలంగా ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో ప్రమాదానికి గురైన మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఏపీ అని ఉండటంతో బాధితులంతా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారుగా అనుకున్నారు. ఐతే మృతదేహాల వద్ద లభించిన ఆధారాల మేరకు వారిని తెలంగాణలోని నాచారం వాసులుగా పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 12-2-2025

03



## ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా షేక్ షఫీ



ఉమ్మడి ప్రకాశం జిల్లా: న్యూస్

ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మార్కాపురం చెందిన జర్నలిస్ట్ షేక్ షఫీ నియమితులయ్యారు. జర్నలిస్టుగా క్రైమ్ కౌంటర్ పత్రిక ద్వారా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ నిత్యం ప్రజల సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ పరిష్కరించేలా చేస్తున్న షఫీకి రాష్ట్ర పదవి వరించటం సంతోషంగా ఉందని ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముస్లింల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## యాసిడ్‌తో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ

### రెండు తెలుగు రాష్ట్రాలకు ఇక్కడి నుండే సరఫరా...



కూకట్ పల్లి ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లిలో సోనీ జింజర్ గార్లిక్ పేస్ట్ పేరిట 1600 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారుచేస్తూ పట్టుబడ్డ మహ్మద్ షకీల్ అహ్మద్. అల్లం వెల్లుల్లి పేస్ట్‌లో అల్లంకు బదులు ప్రమా దకరమైన సిట్రిక్ యాసిడ్, ఉప్పు, పసుపు, వెల్లుల్లి వినియోగిస్తూ తయారు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు కొన్ని నెలలుగా గుడ్డు చప్పుడు కాకుండా తయారు చేస్తున్న మహ్మద్ షకీల్ అహ్మద్ తో పాటు మరో 8 మందిని టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. తక్కువ రేటు కి వస్తున్నాయని అని పేద ప్రజలు కొనుక్కొని ప్రాణాలు పోగొట్టుకోకండి. అని పోలీసులు సూచించారు.

## కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న హైదరాబాద్ వాసిల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్



కూకట్ పల్లి ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కుంభమేళాకు వెళ్లి తిరిగొస్తున్న ఏడుగురు హైదరాబాద్ వాసులు మధ్యప్రదేశ్‌లోని జబల్ పూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం అత్యంత బాధాకరం అని మినీ బస్సును ట్రక్కు ఢీకొన్న ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అని కేటీఆర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలి అన్నారు.మన రాష్ట్రం నుంచి వెళ్లే భక్తుల భద్రత విషయంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం మాట్లాడాలి. అని కేటీఆర్ అన్నారు. కుంభమేళాకు వెళ్లి వచ్చే భక్తులు జాగ్రత్తగా ప్రయాణం చేసి, క్షేమంగా తిరిగి ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసిన సర్పంచుల సంఘం



కూకట్ పల్లి ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను విజ్ఞప్తి చేసిన సర్పంచ్ ల సంఘం మంగళవారం హైదరాబాదులో గల మాసబ్ ట్యాంక్ లోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్పంచుల సంఘం నాయకులు ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వినతిపత్రం అందజేశారు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం అన్యాయమని వారికి సత్వరమే బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే విధంగా చూడాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.అలాగే ఇంటర్ పదో తరగతి పరీక్షలు ఉన్నందున పరీక్షల అనంతరం ఎన్నికలు జరిపించాలని వారు కోరారు 42% బీసీ రిజర్వేషన్ అమలయ్యాకే ఎన్నికల జరపాలని మరో డిమాండ్ లేవనెత్తారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# న్యాయమైన దళిత వర్గీకరణకు ముగింపు పలకాలి: జంపన్న




కూకట్ పల్లి ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

వర్ణ వ్యవస్థలో అతి శూద్రులుగా, పంచమ వర్ణంగా , నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అట్టడుగు కులంగా అన్ని రకాల ఆర్థిక, రాజకీయ, సాంఘిక అణిచివేతకు గురైన వారే మాల, మాదిగ ,రెల్లి ,నేతకాని వగైరా దళిత కులాలు. భారత స్వాతంత్ర ఉద్యమ ఫలితంగా రూపొందిన భారత రాజ్యాంగ నిర్మాణంలో సామాజికంగా వెనుకబడిన దళిత కులాలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని పొందుపరచడం జరిగింది. రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచినప్పటికీ వాటి అమలు కోసం గత 78 సంవత్సరాలుగా పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలు నిరంతరం ఉద్యమించినప్పటికీ రాజ్యాంగంలోని హక్కులు అమలు కావడం లేదు.

**ఎమ్మార్పీఎస్ ఉద్యమం**

రాజ్యాంగంలో కేటాయించిన రిజర్వేషన్లు ఎస్ సి కులాలలో అన్ని వర్గాలకు వారి సామాజిక స్థితికి అనుగుణంగా వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు కాకపోవడానికి పాలక ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థ కారణమవుతున్నది. ఫలితంగా వివిధ దళిత కులాల మధ్య తీవ్రమైన అసమానతలు కొనసాగుతూ ప్రజల మధ్య ఘర్షణలకు కారణమవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ కులాలకు 15% రిజర్వేషన్ ను వర్గీకరించి 61కులాలకు తమాషా ప్రకారం పంపిణీ చేయాలని 1972 నుండి మాదిగ నాయకులు ఆనాటి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ తీవ్రమైన నిర్లక్ష్యం చేసినారు.

1994 జులైలో కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఆర్పీఎస్ ఏర్పడి దళిత వర్గీకరణ ప్రకారంగా రిజర్వేషన్ విధానం అమలు చేయాలని ఆంధ్ర రాష్ట్రంలో సామాజిక ఉద్యమం ప్రారంభించబడి గత 30 సంవత్సరాలు కావస్తున్నది. షెడ్యూల్ కులాల కోటాలో ఉద్యోగాలు మాల కులస్తులకే ఎక్కువ అవకాశాలు లభిస్తున్నాయని , ఎస్సీ కులాలలోని మిగిలిన 61 కులాలకు సమానమైన న్యాయం లభించాలని కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగుతున్నది. గ్రామం నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్మాణాలను ఏర్పాటు చేసుకొని ర్యాలీలు, ధర్నాలు, విజ్ఞాపన పత్రాలతో ,చట్టబద్ధంగా, స్థిరంగా, సుదీర్ఘకాలంగా ఈ పోరాటం కొనసాగుతూ వస్తున్నది.

ఇంతటి సుదీర్ఘమైన, చట్టబద్ధమైన ,శాంతియుతమైన ,సామాజిక ఉద్యమం బహుశా భారతదేశంలో ఇదే మొదటిదై ఉంటుంది. దళిత వర్గీకరణ డిమాండ్ కోసం వీరి ఉద్యమం న్యాయమైనదిగా ,రాజ్యాంగబద్ధమైనదిగా ప్రజాస్వామికమైనదిగా ప్రజల ప్రజాస్వామిక వాదుల వివిధ కమ్యూనిస్టు పార్టీల మద్దతు పొందింది. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదంటూ, మాల సామాజిక వర్గం దానికి సహకరించాలని, ప్రభుత్వం తగిన చట్టం చేయాలని 1996 లో సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రకటన చేసింది. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమానికి వివిధ నక్సలైట్, కమ్యూనిస్టు పార్టీలు ,తెలుగుదేశం కాంగ్రెస్ బీజేపీ వగైరా పార్టీలు సైతం వర్గీకరణ డిమాండ్ కు మద్దతు తెలిపినారు.

**వర్గీకరణ అమలు జరగకుండా ఆటంకాలు**

ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మాల మహానాడు కౌంటర్ ఉద్యమం ప్రారంభించింది.వర్గీకరణ ఉద్యమానికి మాల ప్రజలు వ్యతిరేకులు కాదు. సామాజిక న్యాయాన్ని అర్థం చేసుకోకుండా మాల సంపన్న నాయకులతో పాటు కొద్ది మంది మేధావులు మాత్రమే వర్గీకరణ ఉద్యమాన్ని అడ్డుకోవడం విచారకరమైన విషయం. ఈ క్రమంలో మాల మాదిగ నాయకులు పరస్పరం వ్యక్తిగత నిందలతో దూషించుకోవడం ద్వారా సమస్య మరింత జటిలంగా మారిపోయింది. ఇరుపక్షాల మధ్య శత్రు పూరిత విమర్శలు పెరిగిపోయినవి.

వర్గీకరణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రతికూలంగా కొనసాగిన ఉద్యమాల ఫలితంగా 1996లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం నియమించిన రామచంద్ర రాజు కమిషన్ ఎస్సీలను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించారు. మాల మహానాడు ప్రభుత్వ జీవోను వ్యతిరేకిస్తూ హైకోర్టులో కేసు వేయగా సెప్టెంబర్ 1997 ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వ జీవోను నిలుపుదల చేస్తూ తీర్పునిచ్చింది. ప్రభుత్వ జీవో ప్రభుత్వ పరిధికి మించినదని రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు పేర్కొన్నది.

2000 సంవత్సరంలో ఏపీ ప్రభుత్వం ఎస్సీలను తిరిగి వర్గీకరిస్తూ రిజర్వేషన్లు హేతుబద్ధీకరణ అనే చట్టం చేసింది. ఆనాటి అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం చేసిన ఈ చట్టాన్ని సైతం మాల మహానాడు సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో సుప్రీంకోర్టు తిరిగి ప్రభుత్వ జీవోను కొట్టివేసింది.

2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేస్తూనే, ఉష మెహరా కమిషన్ ఏర్పాటు చేసింది. 2008లో కమిషన్ నివేదికను సమర్పించింది. రాజ్యాంగంలోని 341 ఆర్టికల్ సవరణ చేయాలని, దానికి మూడవ క్లాజ్ చేర్చడం

ద్వారా, వివిధ రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసిన పక్షంలో కులాల వర్గీకరణ పార్లమెంటును ఆమోదించవచ్చని ఉషా మెహ్రా సిఫారసు చేశారు. కానీ ఆనాటి నుండి కేంద్రంలో కొనసాగిన కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఆ తర్వాత బిజెపి ప్రభుత్వం కానీ దాన్ని పరిష్కరించడానికి ఏనాడూ సిద్ధపడలేదు. తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పినబిజెపితొమ్మిదిసంవత్సరాలు మౌనం దాల్చింది. ఎన్నికల రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే రాజకీయ పార్టీలు, న్యాయవ్యవస్థల తీవ్ర వైఫల్యం ఫలితంగానే రిజర్వేషన్ ప్రకారంగా ఉద్యోగాలు దక్కకపోవడం మాత్రమే కాకుండా ఎస్సీ కులాలలోని వివిధ ప్రజల మధ్య నిరంతరము తీవ్రమైన ఘర్షణలకు కారణం అవుతున్నది. ఎస్సీ కులాలలోని శ్రామిక వర్గ ప్రజలు భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేకంగా, అగ్రకుల ఆర్థిక రాజకీయ సాంస్కృతిక అధిపత్యానికి వ్యతిరేకంగా ఒకటై పోరాడకుండా తమలో తామే ఘర్షణ పడేవిధంగా పాలకవర్గాలు కుటిల రాజకీయాలు కొనసాగిస్తున్నారు.

వర్గీకరణ డిమాండ్ చట్టపరంగానే సాధించుకోవాల్సి ఉంటుంది. వర్గీకరణ ఉద్యమకారులు ,వర్గీకరణ వ్యతిరేకవాదులు రాజకీయ పార్టీలతో లాబీ రాజకీయాలు కొనసాగించడం, కోర్టులలో కేసులు నడపడం సాధారణమైంది. ఈ డిమాండ్ ను విజయవంతం చేసుకోవడానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వం తెలుగుదేశం ,కాంగ్రెస్, బిజెపి పార్టీలకు మద్దతు చేసింది. చివరకు ప్రధానమంత్రి మోడీ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ డిమాండ్ కు మద్దతు ఇవ్వగా, ఎమ్మార్పీఎస్ బిజెపి గెలుపు కోసం మద్దతు ఇవ్వడం జరిగింది. తమ ఉద్యమ డిమాండ్ల సాధన కోసం వివిధ రాజకీయ పార్టీలకు మద్దతు చేయడం ఎమ్మార్పీఎస్ ఒక రాజకీయ ఎత్తుగడగా చూస్తున్నది. ఈ వైఖరి భారత దేశంలో అన్ని పార్టీలు అవలంబిస్తున్న విధానమే.

**వర్గీకరణకు సుప్రీంకోర్టు డైరెక్షన్స్**

పంజాబ్ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వాలకు నోటీస్ ఇవ్వడంతో కేంద్ర ప్రభుత్వం సైతం తన అపిడవిట్ దాఖలు చేసింది. ఆగస్టు 2024 సుప్రీం కోర్ట్ వెలువరించిన తీర్పులో, " ఎస్సీ కోటాలో ఉప వర్గీకరణ ఉండదని చెప్పిన 2004 నాటి సుప్రీం కోర్టు తీర్పును కొట్టివేయడం జరిగింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేస్తూ చట్టాలు చేసుకోవచ్చని డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ తీర్పు పట్ల దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ బిజెపి, బీఆర్ఎస్, తెలుగుదేశం వగైరా పార్టీలు హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది.పై నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించినాడు.

**కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ ప్రకటన**

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై 2024 అక్టోబర్‌లో, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్, 2011 జనాభా లెక్కలపై ఆధారపడి ఎస్సీలలోని ఉపకులాల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ప్రకారంగా తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల (ఎస్సీల) వర్గీకరణను మూడు గ్రూపులుగా విభజించింది. ఈ నివేదిక ఆధారం చేసుకుని తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను రెండు సభలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

గ్రూప్ 1 (అత్యంత వెనుకబడిన కులాలు) ఈ గ్రూపులో 15 ఎస్సీ ఉపకులాలు ఉన్నాయి. ఎస్సీ జనాభాలో వీరు 3.288% కాగా 1% రిజర్వేషన్ కేటాయించబడింది. )

గ్రూప్ 2 (మధ్యస్థగా లబ్ధి పొందిన కులాలు)ఈ గ్రూపులో 18 ఉపకులాలు ఉన్నాయి . వీరి జనాభా 62.748% కాగా 9%రిజర్వేషన్ ఇవ్వబడుతుంది. )

గ్రూప్ 3 (సాపేక్షంగా మెరుగైన ప్రయోజనం పొందిన కులాలు). ఈ గ్రూపులో 26 ఉపకులాలు ఉన్నాయి. వీరి జనాభా33.963% కాగా వీరికి 5%రిజర్వేషన్ కేటాయించబడింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళిత కులాలను(61) ఏ బి సి డి లుగా వర్గీకరించగా, నేటి తెలంగాణలో దళిత కులాలు తగ్గిన నేపథ్యంలో(59) ఏ బి సి గా మాత్రమే వర్గీకరించినట్టుగా, వివిధ కులాల్లో వారి సామాజిక ఆర్థిక పరిస్థితుల మార్పులను దృష్టిలో పెట్టుకొని వివిధ గ్రూపులలో మార్పులు చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించింది.

మొత్తం రిజర్వేషన్లలో ఎస్సీల రిజర్వేషన్ 15% కాగా %ా% గ్రూపు 1,%ది% గ్రూప్ 9, %జ% గ్రూపు 5 గా నిర్ణయించినారు. రిజర్వేషన్ల శాతం గ్రూపుల వారీగా నిర్ణయించడం అంటే ఏ ఒక్క కులానికి చెందదు. వివిధ గ్రూపులలో తమ జనాభా నిష్పత్తికి అనుగుణంగా మాత్రమే తిరిగి పంపిణీ చేయబడుతుంది. అంటే సి గ్రూపులో 26 కులాలు ఉంటే దానిలోని మాల కులానికి వారి జనాభాకు తగిన విధంగా మాత్రమే రిజర్వేషన్ శాతం ఉంటుంది. వీరి జనాభా 15 లక్షల 27, 143 కాబట్టి వీరికి సుమారుగా నాలుగు శాతం ఉంటుంది. బి గ్రూపులోని మాదిగ కుల జనాభా 32 లక్షల 33 వేల 642 ఉంది. వీరికి సుమారు ఎనిమిది శాతం పైన ఉంటుంది.

ఈ ప్రకటన పట్ల ఎమ్మార్పీఎస్ హర్షాన్ని వ్యక్తం చేసినప్పటికీ బి గ్రూపులోని మాదిగ కులానికి 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని, వివిధ ఉప కులాలను గ్రూపులలో కేటాయింపును మార్పులు చేయాలని బలంగా అభిప్రాయపడింది. మాల సామాజిక వర్గ నాయకులు కొంతమంది మీడియా సమావేశంలో తమ కులానికి రిజర్వేషన్ కేటాయింపు శాతం అన్యాయంగా తగ్గించినారని తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేసినారు. ఎస్సీ వర్గీకరణ పట్ల సీఎం ప్రకటన గత 30 సంవత్సరాల వర్గీకరణ పై తీవ్రమైన ఘర్షణలను నివారిస్తూ సామాజిక న్యాయానికి తోడ్పడుతున్నది.అసంతృప్తికి గురి అవుతున్న మాల మాదిగ నేతకాని వగైరా నాయకులు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరపడం ద్వారా వర్గీకరణ సమస్య ముగింపుపలుకాలి . ప్రభుత్వ నాన్చివేత లేకుండా ప్రభుత్వ జీవో జారీ చేయాలి. రానున్న కాలంలో దళిత కులాల జనాభాకు తగిన విధంగా రిజర్వేషన్ శాతం పెంపుదల కోసం ఐక్యంగా పోరాడాలి. పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను కొనసాగించాలి.

# సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణ తరగతుల్లో వివరించిన ప్రతీ అంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదువుకుని ఎన్నికల మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు . ఏమైనా సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు.

నామినేషన్లు, స్క్రూటినీ, అప్పీలు వంటివాటికోసం సమయ పాలనను పక్కాగా పాటించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షరమాల క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్స్ నాగరాజు, సురేందర్, శ్రీనివాస్ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.



# సాయిదీప్ రమేష్ కిరాణా,జనరల్ అతిపెద్ద షాప్ యజమాని మృతి చెందడం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,మెదక్ పట్టణ అధ్యక్షులు, 5 వ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 11:

మెదక్ పట్టణంలోని కిరాణా, జనరల్ స్టోర్,ఇతర వస్తువులు ఎక్కడ దొరకని విధంగా సాయి దీప్ షాప్ లో దొరుకుతాయని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మెదక్ ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పిటిసి పట్టణ అధ్యక్షులు,5 వ వాడు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి భౌతిక ఖాయానికి పూలమా లలు వేసి నివాళు లర్పించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని ప్రజలంతా నిత్యావసర వస్తువులకు గాని, శుభ కార్యాలయాలకు గానీ ఎలాంటి ట్రాన్స్పోర్ట్ ఛార్జింగ్ లేకుండా ఇంటి వద్దకు సరుకులు సరఫరా చేసే మెదక్ జిల్లా కేంద్రంలో సాయిదీప్ షాప్ ప్రసిద్ధిగాంచిన యజమాని మృతి చెందడం చాలా బాధాకరమని షాప్ లో పనిచేసే యాజమాన్య సిబ్బంది,మెదక్ జిల్లా నాయకులు,కార్యకర్తలు, ప్రజలు మెదక్ జిల్లాలోని ప్రతి గ్రామాల నుండి వచ్చి సరుకులు కొనే కస్టమర్లకు టి, టిఫిన్,భోజనం చేపించి వారి ఇంటి వద్దకు సరుకులు సరఫరా చేసే సౌకర్యాలు ఏర్పాటుచేసి వారి ఇంటి వద్దకు వెహికల్స్ లో పంపించిన వ్యక్తి మంగళవారం ఉదయం మృతి చెందడం చాలా బాధాకరమని షాపులో పనిచేసే యాజమాన్య సిబ్బంది,ప్రతి రాజకీయ పార్టీల నాయకులతో పాటు చెరగని చిరు నవ్వుతూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో ఆప్యాయత గల వ్యక్తి అకాల మరణం పలకరించే సాయిదీప్ యజమాని రమేష్ తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు 5 వవార్డు కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు అన్నారు. ఆత్మహత్య చాలా బాధాకర మని వేల మందికి సహాయ పడే మనసున్న మంచి వ్యక్తిని కోల్పోయామని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేస్తూ భగవంతుడు ఇచ్చిన ఆజ్ఞ వల్ల శోక సముద్రాన్ని తట్టుకునే ధైర్యాన్ని కోల్పోయామని వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి తండలో గౌరవ ఎమ్మెల్యే మదన్ మో హన్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తిమ్మారెడ్డి తండ ప్రజలతో తండ సమ స్యల గూర్చి చర్చించడం జరి గింది. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి తండా వాసులు మాట్లాడుతూ తం డాలో ప్రధాన సమస్య అయిన టువంటి డ్రైనేజీ సమస్య మరియు సెంట్రల్ లైటింగ్, జిపి బిల్డింగ్ , సిసి రోడ్డు వంటి సమస్యలున్నాయని తెలియ జేయడమైనది. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెం కటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎల్లారెడ్డి శాసన సభ్యులు గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి తండా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వీరితో పాటు తిమ్మారెడ్డి తండా మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, తండా నాయకుడు రాములు నాయక్, మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, వెల్లుట్ల సంతోష్ కుమార్, మన్య నాయక్, శంకర్ నాయక్, లాల్య నాయక్, గంగారాం, కిషన్, తుకారం, రవి నాయక్, చందర్, పీర్యా నాయక్, చత్య నాయక్, రవి, చందర్, రవి నాయక్, అంబ్రియా నాయక్, మోహన్ నాయక్ మరియు షేర్య నాయక్ తదితరులు ఉన్నారు..

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ కమిటీ అధ్యక్షురాలగా పండుగ గంగ నియామకం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ కమిటీ అధ్యక్షురాలు గా పండుగ గంగ ను మండల అధ్యక్షులు దానే తిరుపతి ఆధ్వర్యంలో గ్రామ మహిళ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు పాల్గొనడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షురాలు గా లక్కం లావణ్య ఉపాధ్యక్షురాలుగా సుధ గోని లావణ్య జనరల్ సెక్రెటరీగా మారం హరీష కోశాధికారిగా పండుగు రాణి, కార్యదర్శిగా శ్రీరామోజి నాగరాణి, కార్యవర్గ సభ్యులుగా పండుగు వాణి, రేగుల వాణి, పండుగు గంగవ్వ, బత్తిని లత పెరుక వనజల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రూరల్ జనరల్ సెక్రెటరీ సోయినేని రాజు ఉపాధ్యక్షులు చిలుక ప్రభాకర్ మండల సెక్రెటరీ చింతలకోటి రాజు కచ్చు పరశురాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాయిదీప్ రమేష్ కిరాణా, జనరల్ అతిపెద్ద షాప్ యజమాని మృతి చెందడం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు, 5 వ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 11:



మెదక్ పట్టణంలోని కిరాణా, జనరల్ స్టోర్,ఇతర వస్తువులు ఎక్కడ దొరకని విధంగా సాయి దీప్ షాప్ లో దొరుకుతాయని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మెదక్ ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పిటిసి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు,5వ వార్డు మాజీ కౌన్సిలర్ మామిడ్ల ఆంజనేయులు మున్సిపల్ మాజీ చైర్మన్ మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి తాజా మాజీ చైర్మన్ తూర్పునూరు చంద్రపాల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కౌన్సిలర్లు వ్యాపారవేత్తలు ప్రజాప్రతినిధులు భౌతికక్షాయానికి పూలమాలలు వేసినివాలర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని ప్రజలంతా నిత్యావసర వస్తువులకు గాని, శుభ కార్యాలయాలకు గానీ ఎలాంటి ట్రాన్స్పోర్ట్ ఛార్జింగ్ లేకుండా ఇంటి వద్దకు సరుకులు సరఫరా చేసే మెదక్ జిల్లా కేంద్రంలో సాయి దీప్ షాప్ ప్రసిద్ధిగాంచిన యజమాని మృతి చెందడం చాలా బాధాకరమని షాప్లో పనిచేసే యాజమాన్య సిబ్బంది,మెదక్ జిల్లా నాయకులు,కార్యకర్తలు, ప్రజలు మెదక్ జిల్లాలోని ప్రతి గ్రామాల నుండి వచ్చి సరుకులు కొనే కస్టమర్లకు టి, టిఫిన్,భోజనం చేపించి వారి ఇంటి వద్దకు సరుకులు సరఫరా చేసే సౌకర్యాలు ఏర్పాటుచేసి వారి ఇంటి వద్దకు వెహికల్స్ లో పంపించిన వ్యక్తి మంగళవారం ఉదయం మృతి చెందడం చాలా బాధాకరమని షాపులో పనిచేసే యాజమాన్య సిబ్బంది,ప్రతి రాజకీయ పార్టీల నాయకులతో పాటు చెరగని చిరు నవ్వుతూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో ఆప్యాయత గల వ్యక్తి అకాల మరణం పలకరించే సాయిదీప్ యజమాని రమేష్ తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు 5 వవార్డు కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు అన్నారు. ఆత్మహత్య చాలా బాధాకర మని వేల మందికి సహాయ పడే మనసున్న మంచి వ్యక్తిని కోల్పోయామని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుం బానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేస్తూ భగవంతుడు ఇచ్చిన ఆజ్ఞ వల్ల శోక సముద్రాన్ని తట్టుకునే ధైర్యాన్ని కోల్పోయామని వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రామరాజ్యం ముసుగులో చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నాం

**సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రామరాజ్యం ముసుగులో చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని ఖండిస్తూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారు. రంగరాజన్ లౌకికవాది ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యగా ఉందన్నారు. ముఖ్యంగా రంగరాజన్ పై దాడి చేసిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇటువంటి దాడులు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మతోన్మాదం పేరు పై దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు మళ్లీ ఆయన మీదనే విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ పాల్గొన్నారు.

# దేవరకొండ మండల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా దువ్వ వెంకటేశ్వర్లు ఎన్నిక

**ఏకగ్రీవంగా ఎన్నికైన దువ్వ వెంకటేశ్వర్లు**
**బొడ్డుపల్లి గ్రామంలో రెండుసార్లు వార్డు సభ్యుడుగా కొనసాగిన వెంకటేశ్వర్లు**
**సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం మండల కార్యదర్శిగా పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**
**తన నియామకానికి సహకరించిన దేవరకొండ నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులకు కృతజ్ఞతలు**



దేవరకొండ నీలగిరి వార్త

పద్మశాలి సమాజం బలోపేతంతో పాటు ఐక్యత కోసం తన వంతుగా కృషి చేస్తానని పద్మశాలీలు బీసీ జనాభాలో భాగమై రాజ్యాధికారం వైపున అడుగులు వేయడం కోసం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేవరకొండ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దువ్వ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నియోజకవర్గస్థాయి పద్మశాలి సమావేశాన్ని నియోజకవర్గ అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధ్యక్షులు ఎన్నిక నిర్వహించగా దేవరకొండ మండల అధ్యక్షుడిగా బొడ్డుపల్లి గ్రామానికి చెందిన దువ్వ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా నియామకమయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు బొడ్డు పల్లి వార్డు సభ్యుడుగా సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం మండల కార్యదర్శిగా కొనసాగుతున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా పడమటిపల్లి గ్రామానికి చెందిన మసన శివకుమార్ , ఇద్దంపల్లి గ్రామానికి చెందిన ఏలే శేఖర్ ను నియామకం చేసినట్లు తెలిపారు. వీరికి రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోనాల్డ్ ట్రంప్ నిర్ణయం సరైంది కాదు

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**

నీలగిరి వార్త, హుజూర్ నగర్

అమితమైన ఆశలతో బ్రతుకు తెరువు కోసం ఆస్తులను అమ్ముకొని అమెరికా వెళ్తే భారతీయుల చేతులకు,కాళ్లకు బెడీలేసి ఒక ఉగ్రవాదుల్లాగా తిరిగి పంపిస్తున్న రోనాల్డ్ ట్రంప్ నిర్ణయం సరైంది కాదని, అత్యంత దురదృష్టకరమని,ఇది ప్రపంచమంతా వీక్షిస్తుందని,దీనిపై భారత ప్రధాని మోదీ స్పందించకపోవడం కడు దురదృష్టకరమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తీవ్రంగా ఆరోపించారు.


సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చర్చిస్తున్న సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ అమెరికాకు బతుకుదెరువు కోసం వెళ్లిన వేలాదిమంది భారతీయులను మోదీ ప్రభుత్వం కాపాడాలని,అవసరమైతే భారత్ నుండి విమానాలు పంపి భారతీయులని స్వదేశానికి క్షేమంగా తీసుకురావాలని కోరారు.మరల బ్రిటిష్ సామ్రాజ్యం అరాచకాలు ప్రస్తుతం గుర్తుకొచ్చేలా పరిపాలన కొనసాగిస్తున్నాయని రోషపతి తన ఆవేదనను వ్యక్తం చేశారు. చత్తీస్గడ్‌లో నక్సలైట్ పేరుతో ఆదివాసులను దారుణంగా ఊచకోత కోయటం సరి అయింది కాదని,నిజంగా నక్సల్స్‌ను చట్టపరంగా శిక్షలు పడేటట్టు చూడాలని, ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వారిని అతి దారుణంగా చంపటం మంచిది కాదన్నారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుండె పోయిన వెంకన్న, యాదవ్, కంకణాల రామయ్య,శ్రీను, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

... Two Lakh Fifty Thousand Only ...

With best wishes,

Yours sincerely,

Copy to:
SRI MADAN MOHAN RAO K,
MLA - YELLAREDDY

వైద్యానికి ఎల్ ఓ సి రూ 2.50లక్షల ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ . కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ మండలం వాడ గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న లక్ష్మయ్య కుటుంబ సభ్యులు శాసనసభ్యులు మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా మదన్ మోహన్ వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయల ఎల్ఓసి ఇవ్వడం జరిగింది.

# సంకెపల్లి ప్రధాన రహదారిపై ఆటో బోల్తా 11 మందికి గాయాలు

**వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలింపు.. ఒకరి పరిస్థితి విషమం**

**మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడగా, గాయపడిన వారిని ఏరియా ఆసుపత్రి వేములవాడ తరలించారు. అందులో ఒకరికి తలకి తీవ్ర గాయం అవడం వల్ల కరీంనగర్‌కి తరలించారు. మరొకరిని సిరిసిల్లకి తరలించారు. మిగిలిన 9 మందిలో ఇద్దరికీ ఎముకలు విరగగా వారిని ఆసుపత్రిలో ఉంచి వైద్యం చేస్తున్నారు. మిగిలిన ఏడుగురు చిన్న గాయాలు కాగా అందరికీ ఎక్స్ రేలు తీసి ప్రథమ చికిత్స చేసి పంపారు. జిల్లా వైద్యాధికారి డా. రజిత పరామర్శించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా క్షతగాత్రులకు అవసరమయిన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూపెరిండెంట్ డాక్టర్ పెంచలయ్య కి ఫోన్ చేసి వారికి అవసరమయిన వైద్యం అందించాలని తెలియజేసారు. వైద్యులు డా పెంచలయ్య డా.అనిల్ చారి డా.పరమేశ్వరి ఇతర సిబ్బంది సేవలు అందించారు.

# అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతిని జయప్రదం చేయండి

**ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు జబ్బర్ నాయక్**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఫిబ్రవరి 14 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా భూమి ఇండ్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ విధానాలు మన కర్తవ్యం అనే అంశంపై జరుగు కార్యక్రమాలను కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడో వర్ధంతి సందర్భంగా జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మాల వచ్చేబ్బరు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మూడో వర్ధంతి సంబంధించిన కరపత్రలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సి పి ఐ యు పోలీస్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమృతం పొందిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగం యొక్క తప్పుడు కేసులను నిర్బంధాలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎదురుదాడులను ఎదుర్కొంటూనే అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ రేపు నరసింహ నగర్ ఓగుల ఆదాయ నగర్ షాలినగర్ ముజఫర్ అహ్మద్నగర్ నడిగడ్డ తాండ ఇలా 17 కాలనీలు ఏర్పాటు చేసి మహెూత్తర పోరాటాలు నడపడంలో మడమతిప్పని నాయకుడిగా పేరు పొందాలని అన్నారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ అడుగుజాడలో ఇప్పటి నాయకత్వం నడిచి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ శ్రీకాంత్ అశోక్ రాజు కళావతి తదితరులు పాల్గొన్నారు.

# మాకం చంద్రమౌళిని సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

**పద్మశాలి సంఘం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి**

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మాకం చంద్రమౌళిని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి చాలువతో ఘనంగా సన్మానించారు. మంగళ వారం దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దేవరకొండ నియోజకవర్గం స్థాయి పద్మశాలి సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడుతూ పద్మశాలి సమాజానికి సేవ చేయడం కోసం యువకులు ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలో పద్మశాలి సంఘానికి మంచి గౌరవ మర్యాదలు ఉన్నాయని సగర్వంగా పద్మశాలి సంఘానికి సేవ చేసేటువంటి అదృష్టాన్ని పొందినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నియోజకవర్గ జిల్లా పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులపై దాడి అమానుషం

**ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు**

**అన్నంబొట్ల ఫణి కుమార్ శర్మ**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన ఘటనను ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు అన్నంబొట్ల ఫణి కుమార్ శర్మ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న అన్నంబొట్ల ఫణి కుమార్ శర్మ మాట్లాడుతూ అనునిత్యం దైవ సేవలో పాల్గొంటూ సర్వేజనాః సుఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకుల మీద హింస పూరితంగా దాడి చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. యావత్ అర్చక లోకం ఖండిస్తున్నట్లు ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబోట్ల ఫణి కుమార్ శర్మ తెలిపారు. నిత్యం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రధాన అర్చకులుగా విశేష సేవలు అందిస్తూ దైవ సేవతో పాటు అర్చకుల సంక్షేమం కొరకు,హిందూ ధర్మం కొరకు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న రంగరాజన్ పై దాడి చేయడం దురదృష్టకరమని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని ఫణి కుమార్ శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మర్రిచెట్టు తండావాసులకు సర్టిఫికెట్లు



దేవరకొండ నీలగిరి వార్త

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్గొండ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ సరస్ ఫెయిర్ 2025 మేళా లో దేవరకొండ మండలంలోని మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ సంత్ శ్రీ సేవాలాల్ బంజారా హ్యాండీ క్రాఫ్ట్ తరుపున 7 రోజుల పాటు నిర్వహించిన స్టాల్స్ ను ప్రతిభను కనబరిచినందుకు డిఆర్ డిఏ పిడి శేఖర్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్ ఏపీఎం సత్యనారాయణ గారు సర్టిఫికెట్ ను అందచేశారు అనంతరం మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ మా మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో మహిళలతో చేతి అల్లికలతో తయారుచేసిన బంజారా వస్తువులను డిఆర్డిఏ నాబార్డ్ ఆధ్వర్యంలో నల్గొండ జరిగిన ఎగ్జిబిషన్లో ఏడు రోజులపాటు స్టాల్స్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది ఈ స్టాల్స్ లో మా బంజారా వస్తువులను కొనడానికి చాలామంది ఆసక్తి చూపారు మరియు మాకు ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది. మా బంజారా హస్త కళలను గుర్తించి ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు మాకు సర్టిఫికెట్ ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ యొక్క స్టాల్ ఏర్పాటుకు సహకరించిన డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి సార్ కి నాబా డిడియం వినయ్ కుమార్ కి, వెలుగు యాదయ్య, సత్యవతి మేడం, ఏపీఎం కి ప్రత్యేక ధన్యవాదములు.

## శివన్నగూడ రైతు సేవ సంఘంలో భారీ కుంభకోణం

**ఆలస్యంగా వెలుగులోకి....**





మర్రిగూడ, నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 11:

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో రైతు సేవ సహకార సంఘంలో రూ.75.5 లక్షల భారీ కుంభకోణం జరిగింది.ప్రతి సంవత్సరం మార్చి నెలలో జరిగే ఆడిటింగ్లో అసలు పాలకవర్గం ఈ అవినీతిని ఎందుకు బయట పెట్టలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాలకవర్గం ముగుస్తుండడంతో లీకులు బయటపడ్డాయా..? అని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. సొసైటీలో పనిచేసే ముగ్గురు సిబ్బంది ఒకరు రూ.40 లక్షలు, మరొకరు రూ.13 లక్షలు, వేరొకరు .12.50 వేలు సొంత అవసరాలకు వాడుకున్నట్లు తెలుస్తోంది.ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరిగే పాలకవర్గం మీటింగ్లో సొసైటీ మొత్తం లావాదేవీల గురించి సీఈవో చర్చ పెడతారు.కానీ,ఇంత పెద్ద స్కాముపై ఎందుకు చర్చ జరగలేదనేది మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శివన్నగూడ గ్రామంలో ఉన్న రైతు సేవ సంఘం సుమారు 50 ఏళ్ల నుంచి రైతులకు సేవలు అందిస్తుంది.2016లో రిటైర్డ్ అయిన ఉద్యోగికి నెలకు రూ.50 వేలకు పైన వేతనం ఇస్తూ ఎందుకు కొనసాగిస్తున్నారు.?దీని వెనుక ఎవరున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సొసైటీ పాలకవర్గం ముగిసే నాటికి ఇది బయటపడటం ఏంటని? చైర్మన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు..

ఈ విషయమై చైర్మన్ బాలం నరసింహను వివరణ కోరగా

తమ సొసైటీలో పనిచేసే ఉద్యోగులు పాలకవర్గానికి తెలియకుండా డబ్బులు వాడుకున్నది నిజమేనని అన్నారు. వారు వాడకుండా డబ్బులను రికవరీ చేయాలని డిసిసిబి అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సొసైటీలో విడతలవారీగా ఆడిటింగ్ జరుగుతుందని, వాడుకున్న ప్రతి రూపాయలు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## మార్చ్ 3 నజరిగే పద్మశాలి 17వ మహాసభను విజయవంతం చేయాలి

**సన్నాహ సమావేశంలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి**

**పద్మశాలీలు రాజకీయ రంగాలలో రాణించాలి**

**ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా రాణిస్తేనే రాజకీయ పార్టీలలో గుర్తింపు**

**2028 శాసనసభ ఎన్నికల్లో పదిమంది ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలుగా పోటికి సన్నద్ధం అవుతున్నారు**

**పద్మశాలి రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని కోరిన రాష్ట్ర కమిటీ**

**పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలి**

**రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి**

**నియోజకవర్గ అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య**




దేవరకొండ నీలగిరి వార్త

పద్మశాలీలకు జనాభా ధమాష ప్రకారం శాసనసభ పార్లమెంటులో సీట్లు టికెట్లు ఇవ్వాలని కులగణ చేపట్టడం ద్వారా మంచి పరిణామాలు జరగనున్నాయని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా పద్మశాలీలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి అన్నారు. దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర స్థాయి పద్మశాలీల 17వ మహాసభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 జిల్లాలు నాలుగు రాష్ట్రాలలో నుండి పెద్ద ఎత్తున పద్మశాలి సమాజం హాజరవుతున్నారని అందుకు సంబంధించినటువంటి ఆర్థిక పరమైనటువంటి సమస్యలను అధిగమించడం కోసం సావనీర్ ద్వారా రాజకీయ వ్యాపార ప్రకటనలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మన హక్కులను పొందేందుకు ఈ మహాసభ ద్వారా పద్మశాలి గర్జనను చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాజకీయాల్లో రాణించకపోవడంతో రాష్ట్రంలో పాలించేటువంటి ప్రభుత్వాలు బలహీనంగా వెలివేసేటువంటి పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఆర్థికంగా లేక రాజకీయంగా రాణించేటువంటి వ్యక్తులకు ఆర్థికంగా ఉన్న వాళ్ళు సహాయం అందించాలని తెలిపారు. పద్మశాలి సమాజం దేవాలయాలు కళ్యాణ మండపాలకు విరాళాలు అందిస్తూ ముందుకు వస్తున్నారని వీటితోపాటు విద్య వైద్యం ఆరోగ్యం కోసం కార్యక్రమాలు నిర్వహించాలని పేద విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు దేవాలయాల సముదాయాలలో ఉన్నటువంటి స్థలాలలో గదులను ఏర్పాటు చేసి తక్కువ ధరలకే వసతులను కల్పించాలనే అన్నారు. అప్పుడే సమాజం పట్ల సద్భావన ఏర్పడి గర్వంగా సమాజానికి సహాయం చేయడానికి ముందుకు వస్తారని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మిరియాల రామచంద్రరావు, నియోజకవర్గం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య జిల్లా పద్మశాలి సంఘం నాయకులు దేవరకొండ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం నూతన కమిటీ నియామకం

**దేవరకొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులుగా గుర్రం రాములు**

**మండల అధ్యక్షులను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య**




దేవరకొండ నీలగిరి వార్త

పద్మశాలీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బలోపేతం అవుతూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శ్రీరామదాసు కృష్ణయ్య ,అన్నారు దేవరకొండ పట్టణంలో నియోజకవర్గ పద్మశాలి సర్వసభ్య సమావేశం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులతో పాటు 8 మండలాల అధ్యక్ష కార్యదర్శ కోశాధికారులను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం జరిగినది.నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం రాములు దిండి ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు కోశాధికారి వెంకటేశ్వర్లు, మండల కమిటీ అధ్యక్షులు, చింతపల్లి మండలం కర్నాటి గణేష్ మాల్ ప్రధాన కార్యదర్శి నామని శ్రీనివాసులు గంజి శ్రీనివాసులు కోశాధికారి కుర్మేడు పున్న లింగమయ్య గుండ్లపల్లి ప్రధాన కార్యదర్శి పులిజాల శ్రీనివాసులు గోనబోయినపల్లి కోశాధికారి మాకం సైదులు గుండ్లపల్లి చందంపేట అధ్యక్షులు గడ్డం శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి వనం శ్రీనివాసులు తండ్రి పర్వతాలు కోశాధికారి వనం పాండవయ్య తండ్రి రాజయ్య, గడ్డం బిక్షమయ్య అధ్యక్షులు నేరేడుగోమ్ము,ప్రధాన కార్యదర్శి గండూరి యాదగిరి,కోశాధికారి జిల్లా మహేష్ కుమార్ తిమ్మాపురం,అధ్యక్షులు పానుగంటి బిక్షమయ్య గుడిపల్లి,ప్రధాన కార్యదర్శి చిలుకూరి భద్రయ్య, నక్క బిక్షమయ్య కోశాధికారి, దువ్వ వెంకటేశ్వర్లు అధ్యక్షులు దేవరకొండ మండలం ప్రధాన కార్యదర్శి మసన శివకుమార్ కోశాధికారి ఏలే శేఖర్ మండలం పెద్దఅడిశర్లపల్లి అధ్యక్షులు జల్లా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గంజి సత్యనారాయణ తండ్రి వీరయ్య. కోశాధికారి పున్న విజేందర్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య ముఖ్య అతిథి కామర్తపు మురళి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొట్టబత్తిని సత్యనారాయణ ,జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి అఖిల భారత పద్మశాలి కార్యదర్శి ఏలే యాదయ్య చిరుపోతు శ్రీరాములు రావిరాల వీరయ్య పులిపాటి పట్టణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు గాజుల వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి మాకం చంద్రమౌళి, పులిపాటి నరసింహ పున్న వెంకటేశ్వర్లు వనం జగదీశ్వర్ ఉన్న శైలజ చెరిపెల్లి జయలక్ష్మి చెరుపల్లి ఎల్లయ్య మసన దీపం చిలువేరు స్వామి నందీశ్వర్ గండూరి మార్కండేయ అంకం సుగుణ సాగర్ మునగపాటి శ్రీనివాసు గాజుల మురళి దేవరకొండ నియోజకవర్గం అందరూ పాల్గొన్నారు.

## రంగారాజన్ పై దాడిని ఖండిస్తూ నిరసన దీక్ష




నీలగిరి వార్త, సూర్యాపేట:-

చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు ఎం వి రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తెలంగాణ అర్చక సమాఖ్య మరియు దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ,హిందూ ధర్మపరిరక్షకులైన అర్చకులపైన, సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని, సమాజమంతా బాగుండాలని కోరుకొని నిత్యము దైవ ఆరాధనలో ఉండే అర్చకుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని కోరారు. మరోమారు ఏ అర్చకుడిపై కానీ ఆలయాలపై గాని దాడి జరగకుండా చూడాలని హెచ్చరిస్తూ తదనుగుణంగా ప్రభుత్వాలు అర్చకులకు ఆలయాలకు భద్రత కల్పించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానూజా చార్యులు, బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు చకిలం రాజేశ్వర్ రావు, హిందూ ఐక్య వేదిక కన్వీనర్లు పర్వతం శ్రీధర్, నాగవెల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, అర్చక స్వాములు వలివేటి వీరభద్ర శర్మ, రెంటాల సతీష్, భట్టారం వంశీ కృష్ణ, శ్రీధరా చార్యులు, సంకర్షణాచార్యులు శ్రీహరి ఆచార్యులు, సాగర శర్మ, రామానుజా చార్యులు, మరింగంటి శ్రీనివాసా చార్యులు, కృష్ణమూర్తి, శ్రీధర్, వికాస తరంగిణి, ఆండాళ్ గొష్టి మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ వీధి స్మశాన వాటిక గేట్లు ధ్వంసం

**ముత్యాలమ్మ వీధి స్మశాన వాటిక గేట్లు ధ్వంసం**

**గేట్లు ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు**

**స్మశాన వాటికలో అందాకారం**

**రాత్రి సమయంలో దహన సంస్కారాలు చేయాలంటే తప్పని తిప్పలు**

**విద్యుత్ స్తంభాలు నాటారు వైర్లు మరిచారు**

**విద్యుత్తు లైట్లు అమర్చకపోవడంతో మద్యం ప్రియులు హల్చల్**

**మద్యం సేవిస్తూ వీరంగం సృష్టిస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ వీధి స్మశాన వాటిక.. అక్కడ పూర్తిగా అందాకారం చీకటి పడితే అటువైపున వెళ్లేవారు ఉండరు. మద్యం ప్రియులకు అడ్డాలుగా మారడంతో వారి వికృతి చేష్టలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ వీధిలో గల హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడ తోపాటు గేటు తలుపులను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి ధ్వంసం చేసినట్లు స్థానిక మాజీ ఎంపీటీసీ పొన్నబోయిన సైదులు పత్రికలకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యుత్తు లైట్ల కోసం స్తంభాలను ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేశామని వాటికి సంబంధించిన వైర్ లైట్లు వేయకపోవడంతో దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాలకు వైర్లు లైట్లును బిగించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.

## ఇంటర్ నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కల్గివుండాలి

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ**






ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి -11

ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు.

కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ, ఐసియా ప్రాజెక్ట్ ద్వారా, యన్ఐసి, సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం అద్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలిపారు. వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాంప్రసాద్, డి.ఐ.ఏ. భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ వినియోగంపై రూపొందించిన బ్రోచర్ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో వివిధశాఖలజిల్లాఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కలిసిన వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



మంగళవారం హైదరాబాద్లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , గండ్ర సత్యనారాయణ రావు , కేఆర్ నాగరాజు , మామిడాల యశస్విని రెడ్డి , టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య .

## పదోన్నతి పాటు బాధ్యతను కూడా పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు బంగం కలిగించే రీతిలో వ్యహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## నిబంధనల ప్రకారం పక్కాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -11:





జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -2025 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్ధుల నామినేషన్లు నమోదు, నామినేషన్ల స్క్రూటినీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు, వ్యాలీడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్ధులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొక సారి నూతనంగా చదవాలని తెలిపారు. మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫారంను యధావిధిగా ఎటువంటి మార్పులు లేకుండా స్టేజి 1 రిటర్నింగ్ అధికారి జారీ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ కార్యాలయాలు గుర్తించాలని, అక్కడ చుట్టు పక్కల నిర్దేశించిన పరిధిలో ఎటువంటి రాజకీయ ర్యాలీలు జరగడానికి వీలు లేదని, నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన తూ.చా. తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ గదిలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతిపాదితులను మాత్రమే అనుమతించాలని అన్నారు. ప్రతి రోజు మనకు వచ్చిన నామినేషన్ వివరాల జాబితాను ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. 3 రోజుల పాటు వచ్చిన నామినేషన్ లను 4వ రోజు స్క్రూటినీ చేయాలని, అభ్యర్థి వయస్సు, కులం, నామినేషన్ ఫారం పూర్తిగా నింపారా, సంతకాలు ఉన్నాయా, వివరాలు నింపకుండా ఖాళీగా ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని అన్నారు. రిజర్వ్ కేటగిరి సీట్లలో కుల ధృవీకరణ పత్రం చాలా కీలకమని అన్నారు. తిరస్కరించిన నామినేషన్ పై అప్పీల్, నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తరువాత పోటీ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేయాలని, అనంతరం సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని అన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం నేరమని, దీనికి సంబంధించి సెక్షన్ లతో సహా రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్ధికి స్క్రుటిని తేదీ, సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని, స్క్రుటిని తర్వాత అసంపూర్ణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని, ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని, 7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని, 3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు జనగామకు అన్ని అర్హతలు ఉన్నాయి

**కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ నవోదయ విద్యాలయ సమితి**

**కమీషనర్‌కు వినతిపత్రం**

**ఎంపీ డా.కడియం కావ్య**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఢిల్లీలో నేడు కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్ మరియు కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లాలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతం తక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కెటించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు జరిగితే విద్యార్థులు ఇక్కడకు చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యం ఉందని, ఇటు నేషనల్ హైవేతో పాటు రైల్ మార్గం కూడా అందుబాటులో ఉన్నట్లుగా ఎంపీ తెలియజేసారు. ఎంపీ అభ్యర్ధన పట్ల కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే సానుకూలంగా స్పదించినట్లు ఎంపీ తెలిపారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ అతివేగం...తప్పిన ప్రమాదం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలం పట్టణంలోని స్థానిక చర్ల రోడ్డు నందు చెత్తను సేకరించి తీసుకువెళ్లే ట్రాక్టర్ అధికంగా వెళ్లడంతో రోడ్డుపై ఎగిసి పడ్డ చెత్త చెదారం......

స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ మంగళవారం చర్ల రోడ్డు నందు చెత్త సేకరించి వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ అతి ఉత్సాహంతో మితిమీరిన వేగంతో నడపడంతో ట్రాక్టర్లో ఉన్నా చెత్తాచెదారం రోడ్డుపై విచ్చలవిడిగా పడింది..అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ను చూసి స్థానికులు భయభ్రాంతులయ్యారు. ఈ క్రమంలో కొందరు వాహనదారులు ట్రాక్టర్ డ్రైవర్ని గట్టిగ మందలించడం ట్రాక్టర్ ని ఆపడం జరిగింది. బ్రేక్ వేసిన ఆగని వేగంతో డ్రైవర్ నడిపాడంటూ స్థానికులు తెలుపుతున్నారు. చెత్త విచ్చలవిడిగా వెనుక పడుతున్న వెనక వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడతారని ఆలోచన లేకుండా శృతిమతి లేకుండా తోలిన డ్రైవర్ పై స్థానికులు మండిపడ్డారు. ట్రాక్టర్ డ్రైవర్ అతి ఉత్సాహంతో ట్రాక్టర్ లో ఉన్న మహిళలకు ప్రమాదం తప్పిందంటూ స్థానికులు మాట్లాడుకుంటున్నారు..

## సంచాలకులుగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య సురేష్ లాల్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం నూతన సంచాలకులుగా నియమితులైన అర్దశాస్త్ర విభాగం ఆచార్యులు బి సురేష్ లాల్ బాధ్యతలు చేపట్టారు.మంగళవారం దూర విద్యా కేంద్రంలోని సంచాలకుల ఛాంబర్లో పూర్వ సంచాలకులు, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం నుండి సురేష్ లాల్ బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం సురేష్ లాల్ కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులుగా, అర్దశాస్త్ర విభాగానికి విభాగధిపతిగా కొనసాగుతున్నారు. గతంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గా,క్రీడామండలి కార్యదర్శిగా, విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ గా తదితర పదవులను సమర్ధవంతంగా నిర్వర్తించారు. బాధ్యతలు చేపట్టిన సురేష్ లాల్ ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు ఉపయోగించాలి

**భద్రాచలం మండల విద్యాధికారిని రమ**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలం బూర్గంపాడు మండలాలకు చెందిన గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై శిక్షణ కార్యక్రమం స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు. భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిణి తోటమల్ల రమ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు నేర్చుకుని వాటి సహాయంతో విద్యార్థులకు ఆశక్తికరంగా విద్యాబోధన చేస్తూ మంచి విద్యా ఫలాలను సాధించాలని ఆమె కోరారు. తక్కువ సామర్థ్యాలతో విద్యలో వెనుకబడిన పిల్లలకు సహాయపడటంలో ఈ డిజిటల్ విద్యాబోధనను ప్రత్యేకంగా ఉపయోగించాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సాంకేతిక మెల కువలు నేర్చుకుని బోధనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లీల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను పూర్తిస్థాయిలో విని యోగించుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో జిల్లా రిసోర్స్ పర్సన్ నాగరాజు, మండల స్థాయి సోషల్ రిసోర్స్ పర్సన్స్ ఎం. సత్యనారాయణ, సుధాకర్ రావు, గణితం రిసోర్స్ పర్సన్స్ గా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు ఉపయోగించాలి .

భద్రాచలం మండల విద్యాధికారిని టి రమ.

భద్రాచలం బూర్గంపాడు మండలాలకు చెందిన గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై శిక్షణ కార్యక్రమం స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు. భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిణి తోటమల్ల రమ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నేర్చుకుని వాటి సహాయంతో విద్యార్థులకు ఆశక్తికరంగా విద్యాబోధన చేస్తూ మంచి విద్యా ఫలాలను సాధించాలని ఆమె కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ శ్రీ నాగరాజు గారు మండల స్థాయి సోషల్ రిసోర్స్ పర్సన్స్ శ్రీ ఎం సత్యనారాయణ, శ్రీ సుధాకర్ రావు, గణితం రిసోర్స్ పర్సన్స్ గా బి. భాస్కరరావు ,భౌతికశాస్త్ర రీసెర్చ్ పర్సన్స్ గా డి ఏ. రామకృష్ణ. కే. రవీంద్రమ్మ , జీవశాస్త్ర రిసోర్స్ పర్సన్స్ గా కె. బాలేందర్. జి.వి రాంప్రసాద్ లు పాల్గొని ఈ శిక్షణను అందించారు.బి భాస్కరరావు ,భౌతికశాస్త్ర రీసెర్చ్ పర్సన్స్ గా డి ఏ రామకృష్ణ కే. రవీంద్రమ్మ , జీవశాస్త్ర రిసోర్స్ పర్సన్స్ కె. బాలేందర్,జివి రాంప్రసాద్ లు పాల్గొని ఈ శిక్షణను అందించారు.

## భద్రాద్రి గడ్డపై గులాబీ జెండా ఎగరాలి...

**హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..**

**స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి..**

**బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి వ్యక్తి కెసిఆర్ అనే భావన ఉండాలి..**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మానే రామకృష్ణ భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది ..

ఈ సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం మానె రామకృష్ణ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గులాబీ సైన్యం సత్తా చాటాలని భద్రాచలం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు..

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని. కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతే బిఆర్ఎస్ గెలుపునకు నాంది పలుకుతుందని అన్నారు.. భద్రాచలం మండలంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిఆర్ఎస్ కృషి చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి వ్యక్తి కేసీఆర్ అనే భావనతో ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపిస్తారని గులాబీ సైన్యం అంత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకుపోయి కేసీఆర్ పాలనకు రేవంత్ రెడ్డి పాలనకు తేడా ప్రజలకు స్పష్టంగా వివరించాలని బారాస గెలుపునకు ప్రతీ కార్యకర్త శక్తివంతన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, పడిసిరి శ్రీనివాస్,బత్తుల నరసింహులు, గుంజా ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ,ఇమంది నాగేశ్వరరావు,మురాల డానియల్ ప్రదీప్, బద్ది బాబి, రాఘవ,రవి కిరణ్,గోసుల శ్రీను, గణేష్, సుబ్బారావు, సమర్ కుమార్, పితాని భాను ప్రసాద్, మండల మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, ప్రియాంక, రమాదేవి, సలోమి, తదితరులు ఉన్నారు.



## మిర్చి ధరలు పెంచాల్సిందే..

**క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్**

**లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిక**

**17న తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 11



సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ. 25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ. 23వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి నున్నా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే లక్ష బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ. 14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ. 13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ. 6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ ధర్మా ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తే 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. దానిని ఖమ్మం మార్కెట్‌లో రూ. 11వేలకు విక్రయించాడని, ధర బాగా తగ్గిందనే మనోవ్యథతో చేను దగ్గరకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని వివరించారు. అంతకుముందు కూసుమంచిలో ఓ రైతు, రఘునాథపాలెం మండలం రేగులచలకకు చెందిన మాధవరావు, కోటపాడు రైతు భూపతిరావు ఇలా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) బృందం మార్కెట్‌ను సందర్శించినప్పుడు రోజుండే ధర కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతున్నారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ యథాస్థితేనని చెప్పారు.దీనిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు నష్టపోకుండా చూడాలని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలిచ్చినా ఉపయోగం లేదన్నారు.

మిర్చి బోర్డు ఏర్పాటుకు డిమాండ్..

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ కొన్ని రోజులు తినవద్దు..



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

బ్లడ్ ఫ్లూ ఆంధ్ర ప్రదేశ్ లో రాజమండ్రిలో విస్తారంగా ఉన్న నేపథ్యంలో కొన్ని రోజులు చికెన్ తినటం మానివేయాలని అధికారులు సూచన చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో పలు ప్రాంతాల్లో చికెన్ ధర పడిపోయింది.280 రూపాయల వరకు పలికిన ధర ప్రస్తుతం 150 రూపాయలకు అమ్ముతున్నట్లు బోర్డులు కనబడుతున్నాయి. కానీ చాలా మంది చికెన్ వైపు మొగ్గు చూపే పరిస్థితి ప్రస్తుతం కనబడటం లేదు.

## మార్కెటింగ్ కార్యదర్శులను సస్పెండ్ చేసిన మార్కెటింగ్ శాఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ సిసిఐ కొనుగోలు లో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు సరిగ్గా నమోదు చేయలేదని రాష్ట్రవ్యాప్తంగా ఏడుగురు మార్గడ్డి కార్యదర్శులను సస్పెండ్ చేసిన మార్కెటింగ్ శాఖ.

## భద్రాచలంలో నడుస్తున్న అక్రమ మద్యం సిండికేట్

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలంలో నడుస్తున్న అక్రమ మద్యం సిండికేట్ వ్యాపారంపై మరియు అక్రమ బెల్ట్ షాపులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, స్పందించని సంబంధిత ఎక్సైజ్ అధికారులు, ఎన్నిసార్లు సోషల్ మీడియాలో వచ్చిన మీడియాలో వచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు తీరుపై స్వయాన జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ మద్యం సిండికేట్ ఆఫీస్ పై కాని బెల్ట్ షాపులపై గాని చర్యలు శూన్యం, దీనిపై భద్రాచలం ఐటీడీఏ రోడ్ లో గల బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసి మద్యం సిండికేట్ ఆఫీస్ ముందు అతి త్వరలో అధికారులకు ఇచ్చిన లెటర్ లో తో సహా ఫ్లెక్సీలు కొట్టించి రీలే నిరాహార దీక్షలు చేపట్టనున్న కొంతమంది యువజన సంఘాల నాయకులు, మానవ హక్కుల సంఘాల నాయకులు అని సమాచారం.